GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 330 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 24-07-2024 | పేజీలు : 3

## పరీక్ష మరోసారి అవసరం లేదు

### -బీహార్‌లో రెండు చోట్ల పేపర్ లీకైంది

### -దేశ అత్యున్నత న్యాయస్థానం



**టీ మీడియా,జులై 23,ఢిల్లీ :** నీట్-యూజీ పరీక్ష రద్దు చేసి తిరిగి నిర్వహించాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానంలో దాఖలైన పిటిషన్లపై మంగళవారం ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు విన్న సీజేఐ డీవై చంద్రచూడ్ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీకైన మాట నిజమేనని.. బీహార్ లోని హజారీబాగ్, పాట్నాలో పేపర్ లీకైందని తెలిపింది. 150 మంది విద్యార్థులు నీట్ పేపర్ లీక్‌తో లబ్ధి పొందారని వెల్లడించింది. పరీక్షలు మళ్లీ నిర్వహించాలంటూ విద్యార్థులు కోరుతున్నా.. దేశ అంతటా పేపర్ లీక్ అయినట్లుగా ఆధారాలు లేవని తెలిపింది.. ఒకవేళ పరీక్షను నిర్వహిస్తే 24 లక్షల మంది విద్యార్థులు ఇబ్బంది పడతారని పేర్కొంది. దీంతో నీట్ పరీక్ష మరోసారి నిర్వహించాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం తీర్పును వెల్లడించింది. అదేవిధంగా పరీక్షలో కాపీ కొట్టిన విద్యార్థులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.



## నిర్మలసీతారామన్ బడ్జెట్..

# రూ.32.07 లక్షల కోట్లు


- ఉద్యోగ కల్పనకు పెద్దపీట
- ఎపికి నిధులే.. నిదులు
- తెలంగాణకు మొండిచెయ్యి
- అమరావతికి 15 వేల కోట్లు
- పోలవరం నిర్మాణానికి 12 వేల కోట్లు
- ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీలు

**టీ మీడియా, జులై 23, ఢిల్లీ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో కేంద్రం మహిళలకు, బాలికలకు పెద్దపీట వేసింది. వీరికి లబ్ధి చేకూరేలా ఏకంగా రూ. 3 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిం చేందుకు, వర్కింగ్ మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం హాస్టళ్లను ఏర్పాటు చేయనుందని మంత్రి తెలిపారు.ఇక ఉపాధి, నైపుణ్యం, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్తో పాటు మధ్యతరగతి వంటి నాలుగు ప్రధాన రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దేశంలోని 4.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం ఈ నాలుగు రంగాలపై దృష్టి సారిస్తుందని ఆమె చెప్పారు. ఈ రంగాలకు రానున్న రోజుల్లో రూ. 2 లక్షల కోట్ల నిధులను కేటాయించనున్నట్లు మంత్రి వివరించారు. అలాగే జాబ్ మార్కెట్‌లోకి అడుగుపెట్టే దాదాపు 30 లక్షల మంది యువతకు ఒక నెల ప్రావిడెంట్ ఫండ్ సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్ కారణంగా దేశంలో బంగారం, వెండి ధరలు తగ్గనున్నాయి. అలాగే స్మార్ట్ ఫోన్‌ల ధరలు కూడా తగ్గే జాబితాలో ఉన్నాయి. సెల్‌ఫోన్లపై 15 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గించనున్నారు. వీటితో పాటు మూడు క్యాన్సర్ మందులపై జీఎస్టీ తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఎక్స్‌రే మిషన్లపై జీఎస్టీ తగ్గించనున్నారు. ఇక 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్ డ్యూటీతో పాటు, సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గించనున్నారు. ఈ ఏడాది మొత్తం రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టింది. కేంద్ర బడ్జెట్ లో ఈసారి ఎపికి భారీగా నిధులు కేటాయించారు.. అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు.. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రత్యేక సాయం.. బడ్జెట్‌లో రూ. 15 వేల కోట్లు ప్రకటించిన కేంద్రం.. విభజన చట్టం కింద పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు.. విశాఖ-చెన్నై, ఓర్వకల్లు- హైదరాబాద్ ఇండస్ట్రీ కారిడార్ల ఏర్పాటు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తి సాయం చేస్తాం.. ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి సాయం చేస్తాం.. ఈ ఆర్థిక సంవత్సరంలోనే సాయం.. అవసరాన్ని బట్టి అదనపు నిధులు కేటాయిస్తాం.. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్రతో పాటు వెనకబడిన జిల్లాలకు నిధులు.. వాటర్, పవర్, రైల్వే, రోడ్ల రంగంలో ఏపీకి అండగా నిలుస్తాం. అని నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

### ధరలు పెరిగేవి.. తగ్గేవి ఇవే

సామాన్యులకు వివిధ వస్తువుల ధరలను ప్రభావితం చేసే విధానాలను ప్రకటించారు. 2024-25 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం వైద్యరంగానికి సంబంధించి 3 రకాల క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీని పూర్తిగా తొలగించింది. ఎక్స్‌రే పరికరాలపై సైతం పన్ను తగ్గించారు.మొబైల్ ఫోన్లు, పరికరాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 15 శాతానికి తగ్గించారు. పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చే చర్యలలో భాగంగా 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం తగ్గించింది. మెరైన్ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం రొయ్యలు, చేపల ఫీడ్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 5శాతానికి తగ్గించారు. బంగారం, వెండి,

మిగతా 3లో..



## మోదీజీ థ్యాంక్స్

### బడ్జెట్ -కేటాయింపులపై చంద్రబాబు, పవన్ ల హర్షం

**టీ మీడియా,జులై 23, అమరావతి :** ఎపి అవసరాలను గుర్తించి కేంద్రం బడ్జెట్ లో అవసరమైన నిధులు, ప్రాజెక్ట్ లు , పలు పథకాలు, ప్రకటించడం పట్ల ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు.. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర అర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ఎక్స్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.. అమరావతి, పోలవరం నిర్మాణాలు కేంద్రం అందించే నిధులతో పరుగులు పెడతాయని అన్నారు చంద్రబాబు.. యూనియన్ బడ్జెట్‌లో ఎపిలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రాధాన్యం ఇవ్వడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం మరింత వేగవంతమవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు..అలాగే ముందు చూపుతో ప్రగతిశీల , విశ్వాసాన్ని పెంచే బడ్జెట్‌ను సమర్పించినందుకు మరోసారి మోదీకి ధన్యవాదాలు చెప్పారు.

**పవన్ కల్యాణ్ కూడ**

ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రూ.15 వేల కోట్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# 'కుర్సీ బచావో బడ్జెట్'

### రాహుల్ గాంధీ, ఖర్గేల విమర్శ



**టీ మీడియా,జులై 23, న్యూఢిల్లీ :** కాపీకాట్ బడ్జెట్ ' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ న్యాయ అజెండాను కూడా మోడీ ప్రభుత్వం సరిగా కాపీ చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఎన్‌డిఎ మనుగడ సాగించేందుకు, తన సంకీర్ణ భాగస్వామ్య పక్షాలను మోసం చేసేందుకు మోడీ ప్రభుత్వ బడ్జెట్ అర్థాకలితో కూడిన 'రేవాడీ' (ఉచితాలు) లను పంపిణీ చేస్తోందని, ఇది దేశ ప్రగతి కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాదని, సేవ్ మోడీ గవర్నమెంట్ బడ్జెట్ అని ఖర్గే ఎక్స్‌లో ట్వీట్ చేశారు.యువత, రైతులు, దళితులు, అదివాసీలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మధ్యతరగతి మరియు పేద ప్రజలకు బడ్జెట్‌లో గణనీయమైన కేటాయింపులు లేవని అన్నారు. మహిళల కోసం కీలకమైన ప్రణాళికలు లేవని, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, గ్రామీణాభివృద్ధి వంటి కీలక అంశాలను మోడీ ప్రభుత్వం విస్మరించిందని ఖర్గే విమర్శించారు.

"కుర్సీ బచావో" (ప్రభుత్వాన్ని కాపాడుకునే) బడ్జెట్ అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు వ్యాఖ్యానించారు. ఆర్థిక మంత్రి బూటకపు వాగ్దానాలు చేశారని రాహుల్ గాంధీ విమర్శించారు. "కుర్సీ బచావో బడ్జెట్. మిత్రపక్షాలను బుజ్జగించేందుకు ఇతర రాష్ట్రాల ఖర్చుతో వారికి బూటకపు వాగ్దానాలు. మోడీ స్నేహితులైన పెట్టుబడి దారులను శాంతింపచేయడం. సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపశమనం లేకుండా 'అడ్మి నిస్ట్రేషన్ అసిస్టెంట్స్ (ఎఎ)' లబ్ధి చేకూర్చడం. కాంగ్రెస్ మేనిఫెస్టో, గతంలో బడ్జెట్‌లు కాపీ అండ్ పేస్ట్ " రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆహార ధరల నియంత్రణలో వైఫల్యం : సిపిఎం**

కేంద్ర బడ్జెట్‌ను సిపిఎం జనరల్ సెక్రటరీ సీతారాం ఏచూరి విమర్శించారు. ప్రధాన కార్యదర్శి పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం మరియు ఆహార ధరలను నియంత్రించడంలో బడ్జెట్ విఫలమైందని అన్నారు. జిడిపి ప్రకారం ప్రభుత్వ వ్యయం తగ్గుతుందంటే ప్రజలకు సమస్యలు పెరుగుతాయని స్పష్టం చేశారు.

**బీహార్, ఎపిలకు కేటాయింపులు రాజకీయ ఎత్తుగడ : ఎస్‌పి**

కేంద్ర బడ్జెట్‌పై సమాజ్ వాది పార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ప్రత్యేక ప్రాజెక్టుల కేటాయింపును ప్రస్తావిస్తూ%8% తమ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఇది ఒక రాజకీయ ఎత్తుగడ అని అన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగాన్ని పెంచారని, రైతులు, యువతకు బిజెపి ఒరగబెట్టిందేమిటని మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు.మహిళల భద్రత గురించి ప్రస్తావించలేదని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఎస్‌పి ఎంపి డింపుల్ యాదవ్ విమర్శించారు.

## ఆర్థిక ఇబ్బందులతోనే బడ్జెట్ పెట్టలేకపోతున్నాం

### -ముఖ్యమంత్రి చంద్రబాబు



**టీ మీడియా,జులై 23,అమరావతి:** ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రెండు నెలలు సమయం తీసుకుని బడ్జెట్ పెట్టాలనుకున్నామని అన్నారు. వికసిత్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తోందని తెలిపారు. విజన్ 2020 తయారుచేశాక అభివృద్ధి మొదలైందని అన్నారు.ఏపీ అసెంబ్లీలో నిన్న గవర్నర్ ప్రసంగానికి నేడు ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టింది ప్రభుత్వం. దీనిపై అసెంబ్లీలో జరిగిన చర్చలో చంద్రబాబు మాట్లాడుతూ.. అర్ధరాత్రి 12 గంటల వరకూ ఓపికగా క్యూ లైన్లలో నిలబడి ఓటేసిన ఓటర్లందరికీ పాదాభివందనం చేస్తున్నామన్నారు. 2047 వికసిత ఆంధ్రప్రదేశే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తాను జైల్లో ఉన్నప్పుడు తనను కలిసేందుకు వచ్చిన పవన్.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలొద్దనే మద్దతు ఇస్తున్నట్లు చెప్పిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఎలాంటి కండిషన్ లేకుండా పవన్ తమకు మద్దతిచ్చారని మరోసారి చెప్పారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఏపీ ప్రజల్లో చైతన్యం వచ్చిందనేందుకు నిదర్శనమన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి 57 శాతం ఓట్లు పడ్డాయని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఫలితం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. ఇది మార్పుకు సంకేతమన్నారు.గత ప్రభుత్వం ఎన్నో అరాచకాలు చేసిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. అమాయక ప్రజల మెడపై కత్తులు పెట్టి.. భూములను, ఆస్తుల్ని రాయించుకున్నారని విమర్శలు గుప్పించారు. ఆడబిడ్డలకు రక్షణలేకుండా చేశారని దుయ్యబట్టారు. అంతకుముందు టీడీపీ హయాంలో పల్లెల్లో చదువుకుని ఐటీ దిగ్గజాలుగా ఎదిగినవారున్నారని గుర్తు చేశారు.

# తెలంగాణపై కేంద్రం వివక్ష చూపింది

### -బడ్జెట్‌పై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు..



**టీ మీడియా, జులై 23, హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్?లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. 18సార్లు తాము మంత్రుల బృందంతో కలిసి రాష్ట్ర విభజన చట్టానికి సంబంధించి సమస్యలు తీర్చాలని కేంద్ర మంత్రులను కోరినట్లు తెలిపారు. చాలా సార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర సమస్యలపై వివరించామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్?పై స్పందించారు. జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా ప్రధాన మంత్రి మోదీని కలిసి రాష్ట్రానికి రావల్సిన నిధులపై వివరించామన్నారు. తమ రాష్ట్రంపట్ల పెద్దన్న పాత్ర పోషించమని కోరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. అనవసరమైన బేషజలకు తాముపోలేదన్నారు.బీహార్, ఆంధ్రకి తప్ప ఎవరిని పట్టించుకోలేదన్నారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందన్నారు. ఏపీలో పోలవరం నిర్మాణనికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్రప్రభుత్వం.. తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించింది. కేంద్రంతో ఫ్రెండ్లి?గా ఉండటం తమ చేతగాని తనం కాదన్నారు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర బడ్జెట్?లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్టు కనిపిస్తోందన్నారు. మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రాకు మాత్రం అన్ని విధాలుగా నిధులు ఇచ్చారని తెలిపారు. అయితే దానికి తాము ఎలాంటి విమర్శలు చేయడంలేదన్నారు. అదే సందర్భంగా పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మద్దతు ఇచ్చే పార్టీలతో లాలూచీ పడిన బడ్జెట్ ఇది అని విమర్శించారు. తెలంగాణకు నిధులు కేటాయింపులో పూర్తిగా విఫలం అయినందుకు కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రానికి నిధులు తేనప్పుడు 8మంది బీజేపీ ఎంపీలు ఎందుకు ఉన్నట్లు అని ప్రశ్నించారు. బడ్జెట్?ను మరోసారి సవరించి తెలంగాణకు నిధులు విడుదల చేయాలన్నారు. నిధులు విడుదల చేసేంత వరకూ కాంగ్రెస్ ఎంపీలు పోరాడుతూనే ఉంటారని స్పష్టం చేశారు. దీనికి ఎంఐఎం సహకరించాలని కోరారు.

### మహా నగరంలో

## నకిలీ హార్పిక్

### -తయారి కేంద్రం పై పోలీస్ రైడ్

## ముగ్గురు అరెస్ట్

**టీ మీడియా,జులై 3,హైదరాబాద్ బ్యూరో :**మహానగరం కేటుగాళ్ళు మరో గలీజ్ దందా బైట పడింది.లెట్రిన్ లు శుభ్రత కోసం వాడే నకిలీ హార్పిక్ తయారు చేస్తున్నా ఆఫ్జల్ గంజ్ లోని స్తావరం లో తనిఖీ లు చేసారు.భారీగా అసలును పోలిన నకిలీ హార్పిక్బాటిల్స్,తయారు సామాగ్రీ స్వాదీనం చేసుకొని ముగ్గురు ను అదుపు లోకి తీసు కోన్నారు.ఈ ఆపరేషన్ లొ

మిగతా 3లో..

# ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ నిర్వాహకం

## - రుణమాఫీకి దూరమైన రైతులు





**టీ మీడియా, జులై 23,పెద్దపల్లి బ్యూరో :** కాల్వ శ్రీరాంపూర్ ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ శ్రీకాంత్ మేనేజర్ రాహుల్ కుమార్ రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో చాలామంది రైతులు రుణమాఫీకి దూరంగా ఉండవలసిన పరిస్థితి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో డిసెంబర్ 9వ తారీకు చివరి డేట్ గా నిర్ణయించిన విషయం అందరికీ తెలిసిందే కాగా ఎస్బిఐ అధికారులు క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకోవాలని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సూచించడం జరిగింది ఉషన్న పల్లి గ్రామానికి చెందిన ముస్కు సతీష్ అనే రైతు దాదాపుగా ఎన్నికలకు ముందు నాలుగు నెలల ముందు డబ్బులు కట్టి మళ్లీ తీసుకోవడానికి ప్రయత్నం చేశారు కానీ కాల్వ శ్రీరాంపూర్ ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ మాత్రం ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం రెండు నెలలకు రండి నెలకు రండి 15 రోజులు ఆగండి వారం రోజులు ఆగండి నాలుగు రోజులు ఆగండి అని రైతులను మభ్యపెడుతూ ఎలక్షన్ వచ్చేంతవరకు కూడా రైతులకు క్రాప్ లో ఇవ్వలేదు కొంతమంది రైతులు ఎన్నికలు పది రోజుల్లో వస్తున్నాయని రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ ప్రకటించాడని మాకు క్రాప్ లోను ఇవ్వాల్సిందేనని గట్టిగా అడిగారు మీకు రుణమాఫీ వస్తుంది ఆగండి ఎన్నికల తర్వాత డబ్బులు ఇస్తామని మభ్యపెట్టి ఎన్నికల తర్వాత పది రోజులకు 20 రోజులకు క్రాప్ లోను ఇవ్వడం జరిగింది తీరా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీలో వారి పేర్లు లేకపోవడంతో ఆ యొక్క రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అటు ప్రభుత్వాన్ని నిందించలేము ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో అయోమయంలో ఉన్నారు రైతు .కేవలం ఎస్బిఐ బ్యాంకు అధికారుల మూలంగానే రుణమాఫీకి దూరమయ్యామని ప్రభుత్వం గానీ ఎస్బిఐ బ్యాంకు అధికారులు గాని రైతులకు న్యాయం చేయాలని కోరుచున్నారు ఇంకా ఎంతమంది ఇలాంటి మోసపోయిన రైతులు ఉన్నారో ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు మాకున్యాయం చేయని పక్షంలో రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని రైతు హెచ్చరించారు.

### ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో

# జిల్లా స్థాయి సమావేశం



**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ప్రైవేట్ ఆసుపత్రులు, డయజ్ఞస్టిక్ సెంటర్లు పి.సి.పి. యాక్ట్ 1994కు లోబడి పని చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగానే కొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యువల్ చేయడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లాలో కొత్తగా ఆసుపత్రులు, ఉన్న వాటికి రెన్యువల్ అనుమతులు మంజూరు చేసేందుకు జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధ్యక్షత వహించారు. కొత్తగా 3 ప్రైవేట్ ఆసుపత్రులు, 5 క్లినిక్ లు, మిగిలినవి రెన్యువల్ కు కలుపుకొని 23 దరఖాస్తులు, కొత్తగా ఆయుష్ క్లినిక్ లో కొరకు (9) దరఖాస్తులు రాగా వాటిని నిబంధనల మేరకు సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలను కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గర్భస్థ శిశువు స్కానింగ్ చేయడానికి పి.సి.పి యాక్టు 1994 ను పాటించాలని సూచించారు. లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆసుపత్రుల ప్రతిపాదనలు తిరస్కరించి నిబంధనలకు లోబడి ఉన్న 15 ఆసుపత్రులకు కమిటీ ద్వారా ఆమోదం తెలిపారు. ఆయుష్ క్లినిక్ కు వచ్చిన 9 ప్రతిపాదనలకు కమిటీ ఆమోదం తెలిపింది.కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డా. భాస్కర్ ప్రభాత్, ఇతర డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను తల్లితో సమానంగా చూసుకోవాలి

## ౨జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో** : వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. చెట్లు లేకపోతే భవిష్యత్తులో దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలి వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మొక్కలు నాటారు. చెట్లు ఉంటే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయాన్ని గ్రహిస్తే భవిష్యత్తు తరాలకు మనం మంచి చేసిన వాళ్లమవుతామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని సూచించారు. చెట్లు, అడవులు లేకపోతే వర్షాలు పడక, పంటలు పండక చాలా దుర్భర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని వివరించారు. నాటిన మొక్కలను తల్లితో సమానంగా కాపాడుకోవాలని సూచించారు. ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్, వనపర్తి డిఎస్పి జై వెంకటేశ్వరరావు, డి సి ఆర్ బి డి ఎస్ పి కృష్ణ కిషోర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, కౌన్సిలర్లు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, సి సి ఎస్ సి ఐ రవి పాల్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, జిల్లా ఎస్ఐలు పోలీస్ సిబ్బంది వనపర్తి లారీ అసోసియేషన్ వారు ఆటో అసోసియేషన్ వారు అనూస్ కాలేజీ, మైనార్టీ గురుకుల కాలేజీ వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరోగమన బడ్జెట్

## సిపిఎం పొలిట్ బ్యూరో ప్రకటన




**టీ మీడియా,జులై 23, న్యూఢిల్లీ :** పెరుగుతున్న నిరుద్యోగం, ఆహార ద్రవ్యోల్బణం రేటు, తీవ్రమౌతున్న ఆర్థిక అసమానతలు, క్షీణిస్తున్న ప్రైవేట్ పెట్టుబడులను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఆర్థిక కార్యకలాపాల విస్తరణపై బడ్జెట్ దృష్టి సారించాల్సి వుంది. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రతిపాదనలు కుదింపులతో, తిరోగమన దిశలో వున్నాయని సిపిఎం పొలిట్ బ్యూరో విమర్శించింది. ఇది ప్రజలపై మరిన్ని భారాలను మోపడమే కాకుండా పెట్టుబడి స్థాయిలను, ఉపాధికల్పనను అణిచివేస్తుందని పేర్కొంది.ప్రభుత్వ రెవెన్యూ ఆదాయం 14.5 శాతం పెరిగినట్లు బడ్జెట్ గణాంకాలు పేర్కొనగా.. వ్యయాలు కేవలం 5.94 శాతం మాత్రమే పెరిగింది. ఈ రెవెన్యూలను ఆర్థిక కార్యకలాపాల వృద్ధికి బదులుగా జిడిపిలో ద్రవ్యలోటును 4.9 శాతానికి కుదించేందుకు వినియోగించింది.

ప్రభుత్వ వ్యయాలను స్తంభింప చేయడమే కాకుండా సబ్సిడీలపై గణనీయంగా కోత విధించింది. ఆహార సబ్సిడీ 2022-23లో రూ.2,72,000 కోట్ల నుండి రూ.2,05,250కోట్లకు తగ్గించగా, ఎరువుల సబ్సిడీని రూ.2,51,000 నుండి రూ.1,64,000 కోట్లకు తగ్గించిందని విమర్శించింది. ఎంజిఎన్ఆర్ఇజి పథకంపై కూడా పూర్తి నిర్లక్ష్యం వహించింది. 2022-23లో రూ.90,806 కోట్ల నుండి రూ.86,000 కోట్లకు పడిపోయింది. ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో ఇప్పటికే రూ.41,500 కోట్లు ఖర్చు చేయగా, మిగిలిన ఎనిమిది నెలలకు కేవలం రూ.44,500 మాత్రమే మిగిలాయి. ఇది గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు సరిపోదుబడ్జెట్లో ఉపాధి కల్పన గురించి ప్రత్యేకంగా వ్యాఖ్యానించినప్పటికీ.. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకానికి కేటాయింపులు రూ.2,733 కోట్ల నుండి రూ.2,300 కోట్లకు తగ్గాయి.ఈ బడ్జెట్ సంపన్నులను మరింత సంపన్నులను చేయడం, పేదలను మరింత పేదరికంలోకి నెట్టివేస్తుందని పొలిట్బ్యూరో విమర్శించింది. దేశంలోని సంపన్నులపై సంపద పన్ను ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవడానికి, ప్రజలపై పరోక్ష పన్నుల భారం నుండి ఉపశమనం కలిగించేందుకు నిరాకరించిందని విమర్శించింది.ప్రజల మరియు ఆర్థిక వ్యవస్థ ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంలో బడ్జెట్ విఫలమవడానికి నిరసనగా పార్టీ అన్ని యూనిట్లు ఆందోళన చేపట్టాలని పొలిట్బ్యూరో పిలుపునిచ్చింది.

# దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు అసెంబ్లీ నివాళి

## -ప్రజల గుండెల్లో సాయన్న కుటుంబానికి శాశ్వత స్థానం

## -శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా,జులై 23,హైదరాబాద్ :** కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు సాయన్న కుటుంబం చేసిన సేవలు మరువలేనివని, జనం గుండెల్లో ఆ కుటుంబానికి శాశ్వత స్థానం ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సాయన్న అకాల మరణానికి చింతిస్తూ శాసనసభలో మంగళవారం సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానంపై మాట్లాడుతూ సాయన్న గారి కుటుంబంతో సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. సాయన్న మరణం తర్వాత కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచిన లాస్య నందిత సాయన్న గారు 2024 ఫిబ్రవరిలో రోడ్డు ప్రమాదంలో మరణించడం తనను కలిచివేసిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, ఆ ప్రాంతం జీహెచ్ఎంసీలో విలీనమవుతోన్న ప్రస్తుత సందర్భంలో సాయన్న గారు, వారి కూతురు లాస్య నందిత గ మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి అన్నారు. సాయన్న కుటుంబం ఆశయాలను ముందుకు తీసుకెళతామన్నారు. లాస్య నందిత సాయన్న గారి మృతిపై సంతాప తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# స్మిత సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదు.



**టీ మీడియా,జులై 23, చిన్నంబావి:** కేంద్ర ప్రభుత్వ సర్వీసు ఉద్యోగం లో వికలాంగుల కోట పై స్మిత సబర్వాల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఎస్పీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొల్లి కుర్మయ్య తీవ్రంగా ఖండించారు.ప్రతిభ అనేది ఎవరి సొంతం కాదని వైకల్యాలు శక్తి సామర్థ్యాలు మేధాశక్తిపై ప్రభావం చూపబోవు అని స్పష్టం చేసింది స్మిత సబర్వాల్ ఓ ఐఏఎస్ అధికారిగా వికలాంగులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమె స్థాయిని ఆమెనే తక్కువ చేసుకుందని బీఎస్పీ మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య ఒక ప్రకటనలో విమర్శించారు. అనేక మంది సివిల్ సర్వెంట్లు రాజకీయ వేత్తలు డాక్టర్లు వారి వారి రంగాలలో తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ఉన్నత స్థాయి సేవలందిస్తున్నది వాస్తవం మన కండ్ల ముందు ఉంది కదా అని తెలిపారు. వికలాంగుల మనోభావాలను దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్ ఆ మాటలను వెనక కు తీసుకొని వికలాంగులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పానగల్లు మండల అధ్యక్షుడు అంజి, వీపనగండ్ల మండల ఉపాధ్యక్షుడు ప్రశాంత్, కదిరపాడు మధు, తదితరులు, పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

## ౨ వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



**టీ మీడియా,జులై 23, చిన్నంబావి:** రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 28 లోపు కొత్తగా పాసు బుక్ వచ్చిన 18 నుంచి 59 వయస్సు కలిగిన రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు పట్టాదారు పాసు బుక్ జిరాక్స్,రైతు భీమా దరఖాస్తు పత్రం,ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు జిరాక్సులను ఆగస్టు ఐదవ తేదీ లోగా ఆయా గ్రామాల రైతు వేదికల్లో ఇవ్వాలని తెలిపారు.

# బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు



**టీ మీడియా, జులై 23, గోదావరిఖని ప్రతినిధి:** భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 76 ఆవిర్భావ వేడుకలు రామగుండం ఏరియాలోని బొగ్గు గనులపై మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ రామగుండం ఏరియా వన్ జీడికే-2 గని ఓసిపి-5 ఏరియా వర్క్ షాప్ ఎస్ సిఎంకెఎస్, బిఎంఎస్ కేంద్ర కార్యాలయంలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ ప్రతి కార్మికుల్లో దేశభక్తి ఉండాలని, అంకితభావంతో పనిచేస్తే దేశం గర్వించే విధంగా ఉంటామని, దేశానికి కార్మిక రంగంలో సేవలు అందించే విధంగా చేయాలని అన్నారు. బిఎంఎస్ 69 సంవత్సరాలు పూర్తి చేసుకుని 70 సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ట్రెజరీ ఆకుల హరిణ్, ఫిట్ కార్యదర్శిలు సతీష్, పల్లె శ్రీనివాస్, లక్ష్మయ్య, వెంకటస్వామి, గట్టయ్య, భాస్కర్, నాగేంద్రప్రసాద్, సాంబయ్య,కోటయ్య, నరసింహులు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుడు కర్రలు పట్టివేత



**టీ మీడియా, జులై 23, మహానంది:** మహానంది మండలం బసాపురం గ్రామం చెరువు సమీపంలోని అడవి ప్రాంతంలో పట్టుడు కర్రలను కొట్టి అక్రమంగా నిల్వ ఉంచిన వాటిని స్వాధీనం చేసుకున్నట్టు చలమ రేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య మంగళవారం పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అక్రమంగా పట్టుడు కర్రలను తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాటిని స్వాధీనం చేసుకున్నామని, నిందితుల వివరాలు సేకరిస్తున్నామన్నారు. అక్రమంగా పట్టుకున్న పట్టుడు కర్రలను ఆర్ఎస్ గాజుల పల్లె డిపోకు తరలించినట్టు తెలిపారు.

# పండ్లతోటను పరిశీలించిన మాజీ మంత్రి౨సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో :** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం దేబ్బాడగూడ గ్రామములో రామావత్.జైపాల్ నాయక్ లండన్ నగరంలో ఎంబీఏ పూర్తి చేసి వ్యవసాయంపై మక్కువతో స్వగ్రామం చేరుకొని తన వ్యవసాయ క్షేత్రంలో అవకాడో పండ్లను పండిస్తున్నారు. అవకాడో పండ్లతో పాటు వివిధ రకాల పండ్ల తోటలు, కూరగాయలు ఆధునిక పద్ధతులలో అధిక దిగుబడి సాధిస్తున్నారు.వారి ఆహ్వానం మేరకు ఆ పండ్ల తోటలను నిరంజన్ రెడ్డి సందర్శించి సాగు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అవకాడో పండ్లలో పోషక విలువలు విటమిన్ సి, పొటాషియం,మెగ్నీషియం, ప్రోటీన్ వంటివి కలిగి వుంటుందని తెలిపారు.ఈ పంటలపై ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించాలని నిరంజన్ రెడ్డి కోరారు.

# మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.50,11,లక్షలు

## -ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి..



**టీ మీడియా, జులై 23, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.50,11,101 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ప్రధాన ఆలయాల్లో, భక్తులు 54 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు.ఇందులో స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు, ఇతర హుండీలను లెక్కింపు నిర్వహించగా రూ. 50,11,101 లక్షలు వచ్చిందన్నారు. ఆలయాల ద్వారా రూ.48,73,743 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.1,18,327 గోసంరక్షణ ద్వారా రూ.19,031వేలు, అలాగే యూఎస్ఏ 20,2 , యూఎస్ఏ 10 , 1,యూఎస్ఏ 5 ,2 యూఎస్ఏ 1 డాలర్, 7, వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో .డిసి ఎన్ శ్రీనివాస రెడ్డి, నంద్యాల ఎండోమెంట్ కార్యాలయం, దేవాదాయ శాఖా జూనియర్ అసిస్టెంట్, టి. చక్ర భరత్, మహానంది దేవస్థానం ఏ ఈ ఓ లు వై .మధు,ఓ .వెంకటేశ్వరుడు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, పలు జిల్లాల భ్రమరాంబిక సేవా సమితి సేవకులు, తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు, బాలాజీ సేవా సమితి సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్

## ౨ ఇందిర రెడ్డి



**టీ మీడియా, జులై 23, చిన్నంబావి:** చిన్నంబావి మండలం వెలగొండ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి,ఆధ్వర్యం లో బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇందిర రెడ్డి, పాల్గొని బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాసులు, చంద్రశేఖర్, రమేష్, నాగేశ్వర్, లను ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ పాఠశాల చైర్మన్ తో పాటు, గ్రామ మాజీ సర్పంచ్ శివమ్మ, గ్రామ పెద్దలు వెంకట కృష్ణ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు, యువకులు,తదితరులు, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## బి డాక్టర్ లవకుమార్



**టీ మీడియా, జులై 23,ఎండపల్లి:** మండలం కేంద్రంలో, డి ఎం హెచ్ ఒ డాక్టర్ సమీయుద్దీన్ ఆదేశాల మేరకు అంబారిపేట పి హెచ్ సి డాక్టర్ లవకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం, మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ...గ్రామాలల్లో మలేరియా డెంగ్యూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఎండపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని మేజర్ గ్రామం అయినందున గ్రామంలో రెండు వైపులా సిబ్బంది ని ఏర్పాటు చేసి ఇంటింటికి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఐదు రోజులల్లో పూర్తి అయ్యే విధంగా క్యాంపులు నిర్వహించడం జరిగుతుందని అనుమానం వున్నా వారికి ర్యాపిడ్ డెంగ్యూ, టెస్టులతో పాటు, దయాబెటీస్ షుగర్ బి పి టెస్టులు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని.జ్వరం, మలేరియా,డెంగ్యూ,టెస్టులు ఏరియా వైజుగా సమాచారం సేకరించి హెల్త్ సూపర్ వైజర్కి,విలేజ్ సెక్రటరీ కి తెలియ జేయడం జరుగుతుందని, ఈ టెస్టులల్లో ఒ పి 62,డెంగ్యూ 17,మలేరియా 17 టెస్టులు నిర్వహించమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పిఓ శ్రీనివాస్,ఎంఎల్ హెచ్,ఎం రక్షిత,ఏఎన్ఎం పులి సునీత, విజయలక్ష్మి ,ఎం గణేష్ ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,సూపర్ వైజర్ వి రమణవల్లి, ఆశా కార్యకర్తలు డి నర్మద ఎం స్వప్న,కె జ్యోతి,ఎం స్వప్న డి సరస్వతి,విలేజ్ సెక్రటరీ ప్రభాకర్,గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం

## -మానవత్వం చాటుకున్న పెద్దపల్లి ఎంపీ,చెన్నూరు ఎమ్మెల్యే



**టీ మీడియా జులై 23,పెద్దపల్లి బ్యూరో :** సంవత్సరం క్రితం తండ్రి సోమవారం తల్లి మరణించి అనాథలైన పిల్లలను పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ,చేన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు మండలంలోని ఆశన్నపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలైన మంద ఐలయ్య గత సంవత్సరం చనిపోగా మంద భాగ్య సోమవారం మరణించడం జరిగింది తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోవడంతో మంద అభినేష్, మంద అభి, ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు కాగా గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్దపల్లి ఎంపీకి చెన్నూరు ఎమ్మెల్యేకు విషయం తెలియపరచగా వారు వెంటనే స్పందించి చెరొక 5 వేలు పంపించి అనాథలైన పిల్లలను ఆర్థికంగా ఆదుకున్నారు మాజీ సర్పంచ్ మంద రమా వెంకన్న, మంద శీను చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది .ఎంపీ వంశీకృష్ణకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు కుటుంబ సభ్యులతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఆర్థిక సహాయం చేసేవారు ఎవరైనా ఉంటే అనాథలైన పిల్లలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.



# సేంద్రియ వ్యవసాయంతో రైతులకు అధిక లాభాలు

## పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన

## -మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి

**టీ మీడియా, జులై 23, మహానంది:** మహానంది మండలం నందిపల్లె గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు గ్రామ సభను మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామ సభలో 25 ఎకరాలలో, 30 మంది రైతులను ఎంపిక చేసుకొని, మేలైన సాగు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ పొలంబడి కార్యక్రమాన్ని వరి పంటపై ప్రతివారం నిర్వహిస్తామని,ఈ పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశ్యం,పర్యావరణానికి హాని కలగకుండా, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే పద్ధతుల గురించి రైతులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పొలంబడిలో 14 శిక్షణా తరగతులు ఉంటాయని, ఈ పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశ్యం, నాణ్యమైన దిగుబడిని తీసుకురావడం అని తెలిపారు.కోత తరువాత వరి ధాన్యాన్ని ల్యాబ్ లో పరీక్షించిన తర్వాత, నాణ్యతను బట్టి వారికి స్కోప్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని, తద్వారా వారు మార్కెట్లో ఎక్కువ రేటు అమ్ముకునే విధంగా చేయడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు.అనంతరం రైతులు సాగు చేస్తున్న పచ్చి రొట్ట పంట అయిన జీలుగ పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ నరసింహారావు,ఏఈఓ శ్రీనివాసరెడ్డి, వి ఎ ఎ లక్ష్మీకాంత్, రైతులు పాల్గొన్నారు.



## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై దుమ్ముదుమారం..

**-స్పందించిన మంత్రులు భట్టి, సీతక్క**

**టీ మీడియా, జులై 23, హైదరాబాద్:** ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ వికలాంగులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై పలువురు మజీ బ్యూరోక్రాట్స్ కూడా తీవ్రంగా ఖండించారు. అయితే తాజాగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా స్పందించారు. స్మితా సబర్వాల్ సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరి అభిప్రాయాలను వాళ్లు పంచుకునే స్వేచ్ఛ ఉంటుందన్నారు. అది పూర్తిగా ఆవిడ వ్యక్తిగతమన్నారు. ఆ వ్యాఖ్యలకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. తమది ప్రజా ప్రభుత్వం అని.. ప్రతి విషయంలో ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరిస్తామన్నారు. ఇదే క్రమంలో మంత్రి సీతక్క కూడా ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను ఖండించారు. ఈ అంశాన్ని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. దివ్యాంగులపై ఆమె చేసిన వ్యాఖ్యలు తగవన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి చేసిన వ్యాఖ్యలు దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయన్నారు. స్మితా సబర్వాల్ ఫ్యూడల్ భావజాలాన్ని కలిగి ఉన్నారని ఆరోపించారు. అలాంటి ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలన్నారు. ఫిజికల్ ఫిట్ నెస్?కు సివిల్ అధికారుల పనితీరుకు సంబంధం లేదన్నారు. ఫిట్ నెస్ అనేది దేవుడు ఇచ్చేదని, మానసిక అంగవైకల్యం ఉన్నవారికే ఇలాంటి ఆలోచనలు వస్తాయన్నారు. ప్రస్తుత సమాజంలో దివ్యాంగులు చాలా విభాగాల్లో అత్యున్నత స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు.

## జాతీయవాది బాలగంగాధర్ తిలక్



**టీ మీడియా, జులై 23, గోదావరిఖని ప్రతినిధి:** జాతీయ నాయకులు, దేశం కోసం అహర్నిశలు పాటుపడిన మహనీయులు చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ అని అన్నారు. దేశ నాయకులు చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా గోదావరిఖని శారదానగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాపీఠంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు దేశ నాయకుల వేషధారణలతో అలరించారు. ఇందులో బాలగంగాధర్ తిలక్ వేషధారణలో జితేందర్,హార్దిక్, రూపేంద్ర యాదవ్, సూర్య, అన్విష్ తేజ, సౌర్య అర్జున్, అతిరథ, సిద్ధార్థ, కార్తికేయ, విధాత,చంద్రశేఖర్ ఆజాద్ వేషధారణలో శ్రీఖర్, నవ్యతేజ్, అబన్ జై అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, పాఠశాల కోశాధికారి రఘు సింగ్ పాల్గొన్నారు.

## విధిగా మొక్కలు నాటాలి



**టీ మీడియా, జులై 23, గోదావరిఖని ప్రతినిధి:** రామగుండం కార్పొరేషన్ పరిధి స్థానిక 33 వ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సూచన మేరకు డివిజన్లో మొక్కలు నాటడం చేపట్టామని తెలిపారు. పర్యావరణం పరిరక్షించుకోవాలని, విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. డివిజన్లో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు ఆర్పీలు రాజకుమారి, సంస్కృత, విజయ, డివిజన్ సూపర్వైజర్ రాజబాబు, డివిజన్ మహిళలు, సీనియర్ సిటిజన్స్, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పేరుపేరునా వారికి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

## స్మితా సబర్వాల్ సస్పెండ్ చేయాలని ఎస్పీకి ఫిర్యాదు

**౹ కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**



**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో :** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పై వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రభాకర్ శెట్టి విహెచ్పిఎస్ఎస్ వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధం సంఘాల సమన్వయకర్త పాల్గొని మాట్లాడుతూ స్మితా సబర్వాల్ ను విధుల నుండి వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగులను అవమాన పరిచిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ ని వెంటనే తొలగించాలని రాష్ట్ర వ్యాప్తంగా మంద కృష్ణ మాదిగ నాయకత్వములో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు.

వికలాంగులుగా పుట్టడమే పాపమా అని ప్రశ్నించారు ? జాలి చూపాల్సిన అధికారి ఇలా మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వికలాంగులు కూడా సకలాంగులతో సమానంగా బ్రతకాలని రిజర్వేషన్ ఇస్తే ఆ రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు చేస్తుంటే ఓర్చుకోలేని మీరు పదవిలో కొనసాగే నైతిక విలువలను కోల్పోయారు. ఒకవేళ వికలాంగులకు రిజర్వేషన్ లు లేకుంటే కనీసం మనిషిగా కూడా చూసేవారు కాదన్నారు,అత్యున్నత పదవిలో ఉండి దివ్యాంగ సమాజ ఆత్మగౌరవాన్నీ దెబ్బతీసేలా ట్వీట్ చేసి, దివ్యాంగుల హక్కులకు బంగం కలిగిస్తూ మాట్లాడిన స్మితా సబర్వాల్ ని వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం శిక్షించి, వెంటనే సస్పెండ్ చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సిఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, కృష్ణయ్య, గంధం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా నగరంలో నకిలీ హార్పిక్

**-తయారీ కేంద్రం పై పోలీస్ రైడ్**

## ముగ్గురు అరెస్ట్





ఆఫ్జల్ గంజ్ ఇన్స్ పేక్టర్ ఎన్ జగదీష్ పాల్గొన్నారు. కేసు నంబర్ 363/2024క్రింద కేసు నమోదు అయింది.

వివరాలు పరిశీలిస్తే మార్కెట్ లో నకిలీ హార్పిక్ విక్రయాలు జరగడం తెలుసు కొన్న యాజిమాన్యం.తమ సిబ్బంది ని బృందాల గా చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమం లో హైదరాబాద్ అఫ్జల్ గంజ్ నకిలీ తయారు కేంద్రం అని గుర్తించారు.ఆ మెరకి ఆధారాలు తో హార్పిక్ తయారు పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధి పోలీస్ కి పిర్యాదు చేశారు.విచారణ అనంతపురం పోలీస్ లు ఆకస్మిక తనికి చేసి భారీ గ నకిలీ లు స్వాదీనం చేసుకొన్నా రు సూత్ర దారులు ముగ్గు రు గ గుర్తించారు.ప్రధాన నిందితు డు గౌతం చంద్ ని అదుపులో కి తీసుకొన్న ట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే ఈ ముఠా రాష్ట్ర వ్యాప్తంగా ఏజెంట్ ల ను ఏర్పాటు చేసుకొని నకిలీ హార్పిక్,లైజాల్ ను మార్కెట్ లో విక్రయాలు చేసినట్లు అనుమానం లు వ్యక్తం అవుతున్నాయి.

# నిర్మలసీతారామన్ బడ్జెట్..

# రూ.32.07 లక్షల కోట్లు





ప్లాటినంపై కస్టమ్స్ డ్యూటీ తగ్గించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు పాస్టిక్ దిగుమతులపై బడ్జెట్లో అదనంగా పన్ను పెంచారు. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను తగ్గించారు. పౌర విమానయాన రంగంలో వేగవంతమైన అభివృద్ధి చర్యలలో భాగంగా విమాన టికెట్ల ధరలపై పన్ను తగ్గించారు. జి ఎస్ టి కారణంగా సామాన్యులపై పన్నుల భారం తగ్గిందని మరింత సరళంగా, హేతుబద్ధంగా జి ఎస్ టి ని మార్చుతామని నిర్మల సీతారామన్ బడ్జెట్లో ప్రకటించారు. జీఎస్టీ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సీతారామన్ చెప్పారు.
మునుపటి సంవత్సరం బడ్జెట్ సెషన్లో, టీవీలు, స్మార్ట్ఫోన్లు, కంప్రెస్డ్ గ్యాస్, రొయ్యల ఫీడ్, వజ్రాలు వంటి వస్తువుల ధరలు తగ్గించబడ్డాయి. అయితే సిగరెట్లు, విమాన ప్రయాణం, వస్త్రాల ఖర్చులు పెరిగాయి.తాజా బడ్జెట్లో చౌక, ఖరీదైన వస్తువుల పూర్తి జాబితా దిగువన ఉంది:

### చౌకగా మారిన వస్తువులు

మొబైల్ ఫోన్లు, మొబైల్ పీసీడీఏ, మొబైల్ ఛార్జర్లపై విధించే బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 15 శాతానికి తగ్గింపు బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకం 6%కి, ప్లాటినంపై 6.4%కి తగ్గింపు క్యాన్సర్ రోగుల మందులపై సుంకం ఎత్తివేత? ఫెర్రో నికెల్, బ్లిస్టర్ కాపర్పై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ తొలగింపు? చౌకగా లభించనున్న లెదర్ వస్తువులు, సీఫుడ్? సోలార్ ప్యానెళ్ల తయారీలో ఉపయోగించే మినహాయింపు పొందిన మూలధన వస్తువుల జాబితాను విస్తరించాలని ప్రభుత్వ ప్రతిపాదన? ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలకు అవసరమైన లిథియం-అయాన్ బ్యాటరీలపై పన్ను రేటును కూడా తగ్గింపు? 25 కీలక ఖనిజాలపై కూడా కస్టమ్స్ సుంకం మినహాయింప? రొయ్యల, చేపల మేతపై, బ్రూడ్? స్టాక్స్?పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 5 శాతం తగ్గింపుఖరీదైన వస్తువులు: టెలికాం పరికరాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 10% నుండి 15%కి పెంపు?ప్లాస్టిక్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ 25 శాతం పెంపు? అమ్మోనియం నైట్రేట్పై కస్టమ్స్ డ్యూటీని 10 శాతం పెంపు? నాన్? బయోడిగ్రేడబుల్? ప్లాస్టిక్?పై 25 శాతం కస్టమ్స్ సుంకం పెంపు. ఉద్యోగ కల్పనకు పెద్దపీట.. మూడు ప్రోత్సహకాలు.. ఏంటంటే..
కేంద్ర బడ్జెట్లో ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత కేంద్రం. యువతలో స్కిల్ డెవలప్మెంట్ , ఉపాధి కల్పన కోసం రూ. 2 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు లక్షా 52 వేల కోట్లను కేటాయించారు. ఓవైపు నిరుద్యోగం.. మరోవైపు వ్యవసాయరంగంపై ఫోకస్ ఎక్కువగా పెట్టారు.

### ఉద్యోగ కల్పనకు పెద్దపీట

నిరుద్యోగ నిర్మూలన , ఉపాధికల్పన , రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర బడ్జెట్ను పార్లమెంట్లో ప్రవేశపెట్టారు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్. యువతకు సంబంధించిన అనేక కీలకపథకాలను ప్రకటించారు. కొత్త ఉద్యోగులకు మూడు ప్రోత్సహకాలు కల్పించారు. సంఘటిత రంగంలోకి ప్రవేశించిన తొలిసారి ఉద్యోగులకు ఒక నెల వేతనం ఇస్తారు. మూడు వాయిదాల్లో గరిష్ఠంగా రూ.15 వేలు చెల్లిస్తారు. నెలకు గరిష్ఠంగా రూ. లక్ష లోపు వేతనం ఉన్నవారు అర్హులు. దీనివల్ల 2 కోట్ల 10 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరుతుంది. యువతకు నైపుణ్యాలు పెంచే బడ్జెట్ అని ప్రధాని మోదీ స్వయంగా తెలిపారు.

### ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీలు

ఈశాన్య రాష్ట్రాల్లో 100 పోస్టల్ పేమెంట్ బ్యాంకుల ఏర్పాటు.. ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక ప్యాకేజీ.. ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంట్ స్కీం.. సులభంగా రుణం అందేలా చర్యలు.. ముద్ర రుణాలు రూ.10 నుంచి 20 లక్షలకు పెంపు.. 100 ఫుడ్ క్వాలిటీ ల్యాబ్స్ ఏర్పాటు.. 12 ఇండస్ట్రీయల్ పార్కుల ఏర్పాటు.. క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటు.. పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ.. 30 లక్షలకు పైగా జనాభా ఉన్న 14 పట్టణాల్లో ప్రత్యేక చర్యలు.

### పట్టణ గృహ నిర్మాణలకు భారీగా నిధులు

పట్టణాల్లో గృహ నిర్మాణానికి 10 లక్షల కోట్లు ఈ బడ్జెట్ లో కేటాయించారు 100 పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు.. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన.. కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.. అణు విద్యుత్పై ప్రత్యేక దృష్టి.. కొత్త రియాక్టర్ల ఏర్పాటుకు చర్యలు.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మరో 3 కోట్ల ఇళ్లు.. పట్టణాల్లో కోటి ఇళ్ల నిర్మాణం. చేపడతామని నిర్మల తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం

**౹ ఖండించిన అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్**



**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో :** బాబా సాహెబ్ అంబేద్కరా నీవు రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించాలి. నాయకుల, అధికారుల మనసు మార్చాలి. ప్రజా సమస్యలు తీర్చే విధంగా మార్పు తేవాలి. వనపర్తి లోని పలు సమస్యలపై అధికారులకు ప్రజా ప్రతినిధులకు సంవత్సరాలుగా వినతి పత్రాల ద్వారా విన్నవించుకున్నా వారు సమస్యలపై స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడాన్ని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం మరమ్మత్తులు, పాత బస్టాండ్ ఓపెన్ చేసి అక్కడున్న పూల షాపు వారికి జీవనోపాధి కల్పిస్తూ, మిగిలిపోయిన రోడ్డు వెడల్పు చేయాలని, అవినీతి అక్రమాలు చేస్తున్న అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని, అప్పనంగా మున్సిపల్, హాస్పిటల్ కు సంబంధించిన పాత సామాన్లు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు . అలాగే అభివృద్ధికి పాటుపడవలసిన వారే వర్గ విభేదాలతో అభివృద్ధి కుంటి పడుతుందని వాటిని కూడా నివారించి ఏకతాటిపై వచ్చి అభివృద్ధికి పాటుపడాలని లేని ఎడల ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి, హైకోర్టుకు ఆఫీల్ వేస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది అన్నారు. అన్ని కుల సంఘాలతో అన్ని పక్షాలతో మాట్లాడిన తర్వాత ఆగస్టు 15 తర్వాత నిర్ణయం తీసుకుని పై పనుల మొదలు పెట్టకుంటే ధర్నాలు దీక్షలు చేపడతామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొంటున్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, టీ.జే.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, రాష్ట్ర తెలుగు యువత నాయకులు కొత్త గొల్ల శంకర్, సిపిఐ నాయకులు రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గౌని కాడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి.

**-ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి**




**టీ మీడియా, జూలై 23, మహానంది:** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1లో మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేషన్ స్పెషల్ డ్రైవ్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.అనంతరం ఆయన ఆధార్ క్యాంపును పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ ఆధార్ అప్డేట్స్ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధార్ కార్డు కొరకు ఇబ్బందులు పడుతున్న వారు, చిన్న పిల్లల నమోదు, పేరు, అడ్రస్ మార్పులు, చేర్పులు వంటి వాటిని ప్రత్యేక మొబైల్, చేసుకోవచ్చన్నారు. నేడు సచివాలయంలో ఆధార్ సేవలను అందిస్తున్నట్లు, వాటిని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే గాజులపల్లె 2. 24 వ తేదీ,బుక్కాపురంలో25 వ తేదీన,గోపవరంలో 26 వ తేదీన, తిమ్మాపురంలో 27 వ తేదీన గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజా ఆరోగ్య రక్షణకి ప్రాధాన్యం ఇవ్వాలి

**-డిపిఓ మంజులా దేవి..**





**టీ మీడియా, జూలై 23, మహానంది:** ప్రభుత్వం ప్రజా రక్షణకే ప్రాధాన్యతా ఇస్తుందని నంద్యాల జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారిణి మంజులాదేవి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. పారిశుధ్యం పై గ్రామ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.అనంతరం ఆమె పారిశుధ్య కార్మికుడు మద్దిలేటిని పూలమాల, శాలువాతో సన్మానించారు.ఆమె వెంట, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి శివ నాగజ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, వెల్ఫేర్ అసిస్టెంట్ లింగమయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు వన మహోత్సవం

**౹జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో :** మొక్కలు నాటి ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వన మహోత్సవం కార్యక్రమం పురోగతి పై వెబ్ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మధోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల 39 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇందులో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 10 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించగా ఇరిగేషన్ శాఖకు 2 లక్షల మొక్కలు, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ ద్వారా మిగిలిన మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ తప్ప మిగిలిన శాఖలు పెద్దగా లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలు నాటేందుకు వాతావరణం బాగా అనుకూలంగా ఉన్నందున వెంటనే స్థలాలు గుర్తించి పెద్దమొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటికి ఇచ్చే మొక్కలు పళ్ళ మొక్కలు అయి ఉండాలని పంచాయతీరాజ్ శాఖ అధికారిని ఆదేశించారు.మొక్కలు నాటి ఆన్లైన్ లో నమోదు చేయాలని ఇదే అంశం పై శుక్రవారం సమావేశం ఉంటుందని ఎప్పటిలోగా మొక్కలు నాటి పూర్తి నివేదికతో రావాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీడిఓలు తదితరులు వెబ్ ఎక్స్ సమావేశంలో పాల్గొన్నారు.

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జిలు , విలేకరులు కావలెను.
విలేకరులు కావలెను.
Regd. No. 100/20
T MEDIA
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365